# <u>పత్రికా ప్రకటన</u>

<u>సోల్ (సేవ్ అవర్ అర్బన్ లేక్స్) 12 జున్ 2011</u>

సోల్ అనే ఈ వేదిక హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలో చెరువుల పరిరక్షణకై తపనపడే పౌర వేదిక. ఇది ఏ రాజకీయ పార్టీలకు అనుబంధం కానిది. ఈ వేదికలో, పౌరులు, స్వచ్ఛందసంస్థలు, పరిశోధకులు, అడ్వకేట్లు, ఉద్యమకారులు మరియు అధ్యాపకులు ఉన్నారు. GHMC పరిధిలో 500 పైచిలుకు సరస్సులు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో ఉన్న సరస్సులు అధికారిక జాబితాలో లేవు. జాబితాలో ఉన్నవి క్షేత్రస్థాయిలో నిర్మాణరంగంలోని అక్రమార్కుల చెరకు గురై కనుమరుగౌతున్నాయి. ఈ కబ్జా పర్వంలో కొందరు అవినీతి అధికారుల పాత్ర కూడా ఉన్నది. చెరువుల పరీవాహక ప్రాంతం ఆందోళన కలిగించే స్థాయిలో నాశనం అవుతున్నది. అధిక శాతం సరస్సులకు వాన నీరుకు బదులుగా మురుగు నీరు మాత్రమే వస్తున్నది. అందువలన అవి కాలుష్య కాసారాలుగా మారిపోయాయి. నగర ప్రణాళికావ్యవస్థ కాంట్రాక్టర్లు, బిల్డర్ల అధీనంలో నడుస్తూ విస్తారంగా జల వనరుల వినాశనానికి కారణమౌతోంది.

ఈ వేదిక ప్రధాన లక్ష్యం, పౌరులను ఒక ఉమ్మడి వేదిక ద్వారా జతకలిపి సరస్సులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి వాటి నివారణకు స్థానిక ప్రజల ద్వారా, ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చే మార్గాలను బలోపేతం చేయటం. ప్రభుత్వానికి విన్నపాలు, ఫిర్యాదులు, మీడియాకు సమాచారం అందచేయటం, సమాచార హక్కు చట్టం ద్వారా విషయాలను వెలికితీయటం వంటి కార్యక్రమాలు చేబట్టటం. పలు సందర్భాలలో కలెక్టరు కార్యాలయంలో, మునిసిపల్ కార్యాలయంలో, హైకోర్టు, లోకాయుక్త కార్యాలయంలో పిటీషన్లు దాఖలు చేస్తూ ఉన్నాము.

<u>**ఆగని విధ్వంస క్రీడ:**</u> శాతం చెరువు, జమాలి కుంట, నయ ఖిల్లా చెరువు – గోల్కొండ గోల్ఫ్ కోర్సు చెరలో వున్నాయి, కూకట్ పల్లిలోని ఎల్లమ్మ చెరువు రాంకీ సంస్థ కబ్జా చేస్తోంది, మియాపూర్ పటేల్ చెరువు నాలాపై ఐదు అంతస్తుల ఆక్రమణ వెలసింది, హైటెక్ సిటీ ఎదురుగావున్నతమ్మిడికుంట చెరువులో ప్రముఖ నటుడు నాగార్జునకు చెందిన N కన్వెన్షన్ సెంటర్ అక్రమంగా చొరబడింది. షేఖ్ పేట మండలంలోని హకీంపేట చెరువులో దేవునిపేరుతో అనైతిక ఆక్రమణ, రాజేంద్రనగర్ మండలంలోని ఊర చెరువులో మంత్రిగారి ఆశీస్సులతో కబ్జా – విమానాశ్రయం వద్ద కాముని చెరువులో సత్యనారాయణ జువెల్లర్స్ వారి ఆక్రమణ: చెప్పుకుంటూ పోతే అంతేలేని ఆక్రమణల పర్వం.

<u>**మా డిమాండ్లు:**</u>

1) HMDA లోని చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యుల బాధ్యతలు, విధులపై స్పష్టమైన నిర్దేశకాలు ఉండాలి.
2) చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశాలకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, చెరువుల పరిరక్షణకై కృషి చేస్తున్న వ్యక్తులను ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చుకోవాలి.
3) చెరువుల పరిరక్షణ కమిటీ మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి ఒడంబడిగా ముఖ్యమైన సరస్సుల వద్ద రక్షణకు హోంగార్డులు నియమించి వారి వివరాలు ప్రజలకు తెలియపర్చాలి.
4) చెరువుల పరిరక్షణ కమిటీ వారు చెరువులను కార్పోరేటు సంస్థలకు పరిరక్షణకై అప్పగిస్తామని తీర్మానం చేశారు. దీనిని తక్షణమే వాపసు తీసుకోవాలి. వ్యాపార లాభాలే పరమావధిగా భావించే సంస్థలు పరిరక్షణ బాధ్యతలు నిర్వహించజాలవని మా ప్రఘాడ నమ్మకం. (గచ్చిబౌలిలోమేడికుంట చెరువు విప్రోకు అప్పగిస్తే వారు స్వయంగా దానిని సుందరీకరణ పేరుతో సగం మేరకు పూడ్చివేసారు)
5) చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు, ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలి.
6) ఫ్యాక్టరీలనుంచి మరియు నివాస సముదాయాలనుంచి వచ్చే శుద్ధికాని వ్యర్థాలను సరస్సులలోకి వదిలేవారిపై భారీ జరిమానాలను, కఠిన శిక్షలను విధించాలి.
7) చెరువుల పరిరక్షణకై ప్రభుత్వ వ్యవస్థలు సత్వరమే స్పందించే విధంగా మార్పు రావాలి.
8) చెరువులకు సంబంధించిన సమగ్ర సమాచారం (వైశాల్యం, హద్దులు, సంబంధిత అధికారుల వివరాలు) ఒక వెబ్ సైటుద్వారా ప్రజలందరికి అందుబాటులో వుంచాలి.

మరిన్ని వివరాలకు - 9441233967